Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం, 04 సెప్టెంబర్ 2024
పేజీలు: 04

## ఏఎంసి చైర్మన్ కు సన్మానం

గాంధారి, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్



గాంధారి మండల మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బండారి పరమేశ్వర్ ను పలువురు సన్మానించారు. మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో గాంధారి మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ సొసైటీ చైర్మన్ సాయి కుమార్ లు ఆయనను శాలు వాతో సత్కరించి, పూల మాలతో సన్మానించారు. అనంతరం నూతన చైర్మన్ పరమేశ్వర్ మాట్లాడుతూ., తనపై నమ్మకంతో చైర్మన్ పదవి ఇచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షాన నిలబడి, రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు గాండ్ల లక్ష్మణ్, భాస్కర్ యాదవ్, చాకలి శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది గాండ్ల సాయిలు, దత్తు తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న సీనియర్ న్యాయవాది

♦ పారిశుద్ధ కార్మికులకు రెయిన్ కోట్ల పంపిణీ

బిక్కనూర్, సెప్టెంబర్ 03 సూర్య మేజర్ న్యూస్: భారీ వర్షాల కారణంగా తలకు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్ రెయిన్ కోట్లను మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ లో పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నాడు. మండల కేంద్రం లోని స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో పని చేస్తున్న 28 మంది పారిశుద్ధ కార్మికులకు రెయిన్ కోట్లను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు ఆదుతున్న అవస్థలను చూసి న్యాయవాది రాజబాబు గౌడ్ మానవత్వంతో రెయిన్ కోట్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బేతీ రాజు, లక్ష్మన్, నవీన్, నర్సింగ్ రావు, శరత్, కళ్యాణ్, చంద్ర శేఖర్ గౌడ్, రాము, రంజిత్, రాకేష్, శ్రీనివాస్ పంచాయతీ కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నష్టం వాటిల్లకుండా అప్రమత్తం చేయాలి.

### మాజీమంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.

- ♦ ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి భారీగా ఇన్ ఫ్లో.
- ♦ 41 గేట్ల ద్వారా నీటి విడుదల.
- ♦ పరవళ్ళు తొక్కిన గోదావరి.





ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్

ఆర్మూర్ డివిజన్ పరిధిలోని బాల్కొండ నియోజకవర్గంలో గల ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి 41 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి చేరుతున్నాయి. దీంతో మంగళవారం మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్, ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. అంతకుముందు ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, ఏసిపి బస్వారెడ్డి, ఆర్డిఓ రాజా గౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు లతో సమావేశం నిర్వహించారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సందర్భంగా లోతట్టు ప్రాంతాలు వరద నీటితో ఉంటాయని అక్కడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగవంతం చేయాలన్నారు. వరద ప్రాంతాల్లో ఇంజనీరింగ్, రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీరాజ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పురాతన శిథిలావస్థలో ఉన్న కుటుంబాలను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. ఆర్మూర్ ప్రాంతంలో నెలకొని ఉన్న వర్షాభావ పరిస్థితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 10.91 అడుగులు కాగా ప్రస్తుతం 10.88.8 అడుగుల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి భారీగా చేరిన ఇన్ ఫ్లో సందర్భంగా అధికారులు 41 గేట్లను ఎత్తి నీటిని వదులుతున్నారు. ఈ విషయమై సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ప్రాజెక్టులోకి భారీగా వస్తున్న ఇన్ ఫ్లో వల్ల గోదావరి పరివాహక ప్రాంతం ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని అధికారులకు

2

## భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 03







భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కలెక్టర్ కార్యాలయం నుండి డివిజన్ మరియు మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంగ్వాన్ మాట్లాడుతూ., వర్షాలు ప్రభావం ఇంకా ముగిసిపోనందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. సంబంధిత అధికారులను పరిశీలించి వెంటనే రిపేరు చేయాలని సూచించారు. అధిక వర్షాల వలన చనిపోయిన వారి వివరాలను రెవెన్యూ శాఖ అధికారులకు వివరాలను అందించాలని, అధిక వర్షాల వలన దెబ్బతిని ఇబ్బందిగా మారిన పాఠశాల వివరాలను అందించాలని, అవసరమనుకుంటే పాఠశాలలకు సరిచేసే వరకు సెలవులు ప్రకటించాలని అన్నారు. మరియు వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల మున్సిపాలిటీలలో పరిశుద్ధ కార్యక్రమాలు పగటి పందిగా నిర్వహించాలని అన్నారు. వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టం వాటిల్లకుండా అప్రమత్తం చేయాలి.

## మాజీమంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.

( మొదటి పేజీ తరువాయి )



సూచించారు. అదేవిధంగా ఎస్సారెస్పీ పవర్ జనరేషన్ విభాగం లో విరివిగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నందున కరెంటు కోతలు ఉండవని ఆశాభావం వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని సూచించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. అలాగే చెరువులు, కుంటలు, జలాశయాలు పూర్తిస్థాయిలో నిలువలను సంతరించుకుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలతో పాటు వచ్చే రబీ సీజన్ పంటలకు సమృద్ధిగా సాగునీరు అందుబాటులో ఉంటాయని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా చెరువులు వాగులకు గండ్లు పడకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఎగువ మహారాష్ట్ర నుంచి భారీ స్థాయిలో ఇన్ఫ్లో రావడంతో జిల్లా వ్యాప్తంగా ముందు జాగ్రత్త చర్యగా సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట సీడ్స్ కార్పొరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ అన్వేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ ఆమ్దన్, కాంగ్రెస్ నాయకులు నాగేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, గడుగు గంగాధర్, అయ్యప్ప శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ అర్హులకు ఇవ్వాలంటూ

## తాసిల్దార్ కు వినతిపత్రం.

ఎడపల్లి, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో ప్రభుత్వం వారం క్రితం డబుల్ బెడ్ రూమ్లో గ్రామంలో కొందరికి కేటాయించగా, లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు. మంగళవారం ధర్మారంకు చెందిన కొందరు పేదలు తాము కొన్ని ఏళ్లుగా పేదరికంలో మగుతున్నామని, ఇప్పటికి మేము గుడిసెలలో నివాసం ఉంటున్నామని, ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అవినీతి వల్ల నిరుపేదలు రోడ్డున పడ్డారు

- ప్రజలు ఆపదలో ఉంటే కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడు.
- కేటీఆర్ అమెరికాలో ఎంజాయ్ చేస్తున్నాడు.

బిక్కనూర్, సెప్టెంబర్ 03 సూర్య మేజర్ న్యూస్





కెసిఆర్ అవినీతికి కక్కుర్తి పడి చెరువులలో, ఎల్ టీఎఫ్ భూములలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడని, కెసిఆర్ కుటుంబ సభ్యులు వేలకోట్ల ఫామ్ హౌస్ లు కట్టుకొని ప్రజలను మాత్రం నీటిలో ఉండేలా ఇండ్లు కట్టించారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపించారు. మంగళవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్లు నీట మునగడం వల్ల అందులో నివసిస్తున్న వారికి ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఫౌండేషన్ ద్వారా 17 కుటుంబాలకు రెండు వేల చొప్పున నగదును, పండ్లను, బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ బాధితులు తమకు వేరే చోట ఇండ్లు కట్టించాలని కోరగా, స్పందించిన షబ్బీర్ అలీ త్వరలోనే 17 కుటుంబాలకు ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. భారీ వర్షాలు కురవగానే అధికారులను అప్రమత్తం చేసి ప్రాణ నష్టం జరగకుండా వెంటనే అధికారులు చర్యలు చేపట్టారని, బాధితుల కోసం పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, కేటీఆర్ మాత్రం అమెరికాలో ఉండి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తండ్రి కెసిఆర్ ఫామ్ హౌస్ లో పడుకోగా, కేటీఆర్ అమెరికాలో ఎంజాయ్ చేస్తూ విపత్కర పరిస్థితుల్లో కూడా బిఆర్ఎస్ నాయకులు పట్టించుకోకపోవడం వారికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి ,మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వరద బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామాలలో పర్యటిస్తున్నామని, రాను జ్వరంతో బాధపడుతున్న ముఖ్యమంత్రి ఆదేశంతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నానన్నారు. అలాగే వర్షాలకు పంటలు నష్టపోతే వ్యవసాయ సిబ్బంది నివేదికలు తయారుచేసి అందజేయగానే రైతులకు నష్ట పర్యాయాన్ని చెల్లిస్తామని చెప్పారు. అంతకుముందు జాతీయ రహదారి పక్కన కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డును నిర్మించాలని నేషనల్ హైవే అథారిటీ పీడీ శ్రీనివాస్ కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే సిద్ధి రామేశ్వర ఆలయానికి వెళ్లే దారిలో బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 63 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు షబ్బీర్ అలీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సూర్యకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాను స్వామి, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్లు లింగాల కృష్ణ గౌడ్, గాండ్ల సిద్ధిరాములు, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, బిక్కనూర్ సొసైటీ చైర్మన్ గంగల్లా భూమయ్య, ప్రైవేటు ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు బాగా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ సుష్మా రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా బాధితులకు

## తాత్కాలికంగా పునరావాసం ఏర్పాటు చేసిన కౌన్సిలర్లు

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారి వర్షాలకు నాయకులు నునుగొండ శ్రీనివాస్, కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్ ఆధ్వర్యంలో తుఫాను హెచ్చరికలతో ముందస్తుగా స్థానిక నీలకంటేశ్వరాలయం వద్ద గుడిసెలు వేసుకుని రిక్షా నడిపి బతికే పకీరులను గుర్తించి పునరావాస ఏర్పాట్లలో భాగంగా గత రెండు రోజుల నుంచి స్థానిక అంగన్వాడి పాఠశాలలో తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేశారు. వారికి వంట సామాగ్రి 25 కేజీల బియ్యం, పప్పు, నూనె, అన్ని రకాల వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె తిరుపతి, వార్డ్ కౌన్సిలర్ జంగం నీలకంఠం, బంగారి రాము, మాజీ వార్డ్ మెంబర్ సుభాష్ అప్ప, మున్సిపాలిటీ సిబ్బంది, సంఘని సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపాలు జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలి

## ఎస్సై పుష్ప రాజ్

రాజంపేట, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్



వినాయక చవితి పురస్కరించుకొని వినాయక (గణేష్) మండపాలు నిర్వహించే ప్రతినిధులు అందరూ గత రెండు రోజుల నుంచి కురిసిన వర్షాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ కనెక్షన్ ఇచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోగలరని తెలిపారు. ప్రతి ఒక్కరూ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి డీజేలు కు అనుమతులు లేవని, కాబట్టి ప్రజలు ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మండపాలు ఏర్పాటు చేస్తున్నప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోగలరని రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో పునరావాసం.

నాగిరెడ్డి పేట్, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్



నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన రెండు కుటుంబాల నివాసపు ఇండ్లు భారీ వర్షాల కారణంగా కూలిపోవడంతో ఆ కుటుంసభ్యులను మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తాత్కాలికంగా పునరావాసం కల్పించినట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి కిష్టయ్య తెలిపారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామానికి చెందిన రాజీపేట లక్ష్మి, రాజీపేట రామవ్వల నివాసపు ఇండ్లు కూలిపోవడంతో, వారిని గుర్తించి ఈ రెండు కుటుంబాలను మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పునరావాసం కల్పించినట్టు ఆయన తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.

## జర్నలిస్టు బంధువును పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

సదాశివనగర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 03

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుపిర్యాల్ గ్రామానికి చెందిన జర్నలిస్టు బిక్కనూరు సాయిలు పెద్ద అత్తమ్మ జంగం గారి రాజవ్వ అనారోగ్యానికి గురై కామారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్స చేస్తున్నారని విషయం తెలుసుకొని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాజవ్వ కుమారుడు జంగం గారి పెద్ద సాయిలును వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజవ్వకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మాజీ జెడ్పిటిసి వెంట పోసానిపెట్ రైతుబంధు మాజీ అధ్యక్షుడు చాకలి తిరుపతి, జిల్లా గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.



## గోదావరి నది ఉధృతను పరిశీలించిన ఆర్డీవో

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 03

గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్నటువంటి వర్షాలకు గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న తీరాన్ని బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ పరిశీలించారు. మంగళవారం రెంజల్ మండలం లోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న తీరాన్ని ఆయన పరిశీలించి, ఆయకట్టు మరియు నది పరి వాహక ప్రాంత శివారులో ఉన్నటువంటి ప్రజలను అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు. మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతం నుండి భారీ ఎత్తున వరదనీరు చేరడంతో గోదావరి నది నిండుకుండ లాగా ప్రవహిస్తూ, దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీలోకి లక్షల క్యూసెక్కులపైగా వరద నీరు చేరుతుందని ఆర్డిఓ తెలిపారు. మహారాష్ట్ర- తెలంగాణ ప్రాంత ప్రజలకు రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు. ఆయన వెంట తాహసిల్దారు శ్రావణ్ కుమార్,ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ ఐ రవికుమార్, ఎంపిఒ రఫీ హైమద్, పంచాయతీ కార్యదర్శి సతీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# చెరువులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

## మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



భీమ్‌గల్, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్

చెరువులను, కాలువలను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పీ.సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం భీమ్‌గల్ పట్టణంలోని రాష్ట్ర యునైటెడ్ సహకార చైర్మన్ మానాలా మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి తో కలిసి మొగులు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు కాలువలను కబ్జా చేసి ప్లాట్లు పెట్టారని కాలని వాసులు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో జాయింట్ సర్వే చేసి కాలువను తీసి సమస్య పరిష్కరిస్తామని ఆయన బదులిచ్చారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ., చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని దీనికి అందరూ సహకరించాలని కోరారు. కాలువలను కబ్జా చేసి ప్లాట్లు విక్రయిస్తునట్లు తమ దృష్టికి వచ్చిందని ప్లాట్లు కొనేటప్పుడు అన్ని చూసి కొనుక్కోవాలని ప్రజలకు సూచించారు. పట్టణంలోని రథం చెరువు కబ్జా కాకుండా సరిహద్దులు త్వరలోనే పెట్టుతామని దానికి ప్రభుత్వం నుండి నిధులు కూడా మంజూరు అయినట్లు తెలిపారు. మొగిలి చెరువు కట్టని పెంచి పటిష్టపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తహేర్ బిన్ హందన్, మాజీ జిల్లా అధ్యక్షుడు గడుగు గంగాధర్,జిల్లా అధికార ప్రతినిధి వేణు గోపాల్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధిరే స్వామి,జిల్లా డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, పట్టణ అధ్యక్షుడు జే జే నర్సయ్య, ఎస్సి,ఎస్టీ సెల్ అధ్యక్షులు పర్స అనంత రావ్, గోపాల్ నాయక్, మల్లెల లక్ష్మణ్, వాక మహేష్, పొలసని రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల హాస్టల్ ను పరిశీలించిన అర్ డి ఓ మన్నె ప్రభాకర్.





ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ ఆదర్శ పాఠశాలను, బాలికల హాస్టల్ ను ప్రత్యేక అధికారి ఆర్డిఓ మన్నే ప్రభాకర్, తాసిల్దార్ మహేందర్ కుమార్ తో మంగళవారం ఉదయం పరిశీలించారు. కిచెన్ రూమ్ లో కి వెళ్ళి వండిన అన్నం ను చూసి వంట చేస్తున్న వారిని శుభ్రత పాటించాలి అని సూచించారు. వార్డెన్ తో మాట్లాడుతూ బారి వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలకు మెనో ప్రకారం భోజనం అందించాలని, పిల్లల ఆరోగ్యం విషయం లో శ్రద్ధ కనబరచాలని, ఎలాంటి ఇబ్బందులూ వున్న వెంటనే తెలియచెయ్యాలని, హాస్టల్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలి. దోమలు రాకుండా దోమల మందు పిచికారి చేసే విధంగా చూడాలని పలు సూచనలు చేశారు. అనంతరం బాలికలతో మాట్లాడుతూ బాగా చదువుకొని తల్లి తండ్రులకు, పాటశాల కు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంపివో అతినారపు ప్రకాష్ తో పాటు ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

## 5న గణేష్ మండలి సమావేశం కు అందరూ హాజరు కావాలి.

### యస్ ఐ బొజ్జ మహేష్

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోనీ ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో ఈనెల 5 న ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డి మండల గణేష్ మండపాల నిర్వాహకులకు మీటింగ్ ఏర్పాటు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ బోజ్జా మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంకు గణేశ్ మండపాల నిర్వహకులు అందరూ తప్పని సరిగా హాజరు కావలని కోరారు.

## మాక్లూర్ మండల కేంద్రంలో శాంతి సమావేశం






**మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 03**

మాక్లూర్ మండల కేంద్రంలో రానున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతి కమిటీ సమావేశం జరిగింది. గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మాక్లూర్ ఠాణా ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ శాంతి కమిటీ సమావేశం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో పోలీస్, రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్త్ రూరల్ సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ., మండలం లో గణేశ్ ఉత్సవాలను ప్రతి ఒక్కరు శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా మండల కేంద్రంలో గణేష్ ఉత్సవాలు చాలా అద్భుతంగా జరుగుతాయని విన్నానని, ఈ సంవత్సరం కూడా ప్రతి ఒక్కరు శాంతియుతంగా జరుపుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పండగ అనేది మన కుటుంబంతో పాటు మన తోటి వారు కూడా బాగుండాలని భగవంతుని భక్తితో సంబరాలు చేసుకోవడమే దాని ముఖ్య ఉద్దేశమని ఇతరులకు ఇబ్బందులు తలపెట్టకుండా సోదర భావంతో సహకరించుకుంటే పండగ సంబరాలు శాంతియుతంగా జరుతాయని అలా జరగాలని అందరం ఆశిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, తహశీల్దార్ శేఖర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, సూర్య మేజార్ న్యూస్, సెప్టెంబర్ 03**



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల విగ్రహాలను పోస్టర్లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్ సి సంఘం పోస్టాలను ఆవిష్కరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణ పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు టీజీ పిసిబి నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణం గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటో ట్రాలీల ద్వారా పర్యావరణ సందేశాలతో ప్రదర్శన బస్టాప్ లలో హెూల్డింగ్లు మట్టి గణేష్ల ద్వారా పర్యావరణ పరిరక్షణపై కళాజాత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు తొలగించడానికి చెరువుల్లో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలని మట్టితో చేసిన వినాయక విగ్రహాలు తయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చైతన్యం చేసే ప్రయత్నం చేశారు.

## పునరావాస కేంద్రంలో భోజన వసతి కల్పించిన అధికారులు

**బిక్కనూర్, సెప్టెంబర్ 03, సూర్య మెజార్ న్యూస్**



భారీ వర్షాల కారణంగా మండలంలోని రామేశ్వర్ పల్లి డబుల్ బెడ్రూంలు నీటిమనగాడంతో అందులో నివసిస్తున్న వారిని రక్షించి పునరావాస కేంద్రాన్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే, కాగా బాధితులకు మండల అధికారులు అల్పాహారంతో పాటు భోజన వసతిని ప్రతిరోజు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఎమ్మార్వో శివప్రసాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు తమ పట్ల చూపిస్తున్న ఆధారాభిమానాలకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ అధికారులు పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవ శాంతి కమిటీ సమావేశం

**రాజంపేట, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్**



గణేశ్ ఉత్సవ శాంతి కమిటి సమావేశం నేడు బుధవారం రైతు వేదిక భవనంలో ఉదయం 11 గంటలకు రానున్న వినాయక చవితి దృశ్య శాంతి కమిటి సమావేశం ఉంటుందని రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు. కావున వినాయక మండపాల నిర్వహకులు ఇద్దరు చొప్పున హాజరు కావాలని ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు.

## జాన్కంపేట్ లో విష జ్వరాలు..

**ఎడపల్లి, సెప్టెంబర్ 03, సూర్య మెజర్ న్యూస్**





ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో 15 రోజులుగా విష జ్వరాలతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు మంగళవారం పత్రికముకంగా తమ గూడును వెలబోసుకున్నారు. గ్రామంలో ఒకటో వార్డు, కొత్త కాలనీవాసులు తీవ్ర విష జ్వరాలతో పది రోజులుగా బాధపడుతున్నామని కాలనీలు పాడుబడ్డ బావిలో డంపింగ్ యార్డ్ కు తరలించాల్సిన చెత్తను, పాడుబడ్డ బావిలో వేయటం వలన నాలుగు రోజులుగా కూర్చున్న భారీ వర్షాల కారణంగా, బావిలో నుండి నీరు పొంగి కాలని,సిసి రోడ్ పైకి రావడం పాటు, కాలనీలో నీరు నిలిచి, దోమలు ఈగలు చేరి విష జ్వరాల బారిన పడ్డామని విష జ్వరాలతో పాటు ఇద్దరు పాపలకు రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యా అని, నిజామాబాదు ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించుకున్నప్పటికిని చాలా డబ్బులు ఖర్చుయి అయ్యాయని, తమ కాలాన్ని సమస్యల పట్ల పలుమార్లు గ్రామపంచాయతీ సెక్రటరీకి విన్నవించామని ఇప్పటికి సమస్య పరిష్కారం కాలేదని, సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. విష జ్వరాలతో బాధపడుతున్నట్లు తెలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ఫీవర్ హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. హెల్త్ క్యాంప్ ను జిల్లా వైద్య వైద్యాధికారి రాజశ్రీ సందర్శించి విష జరాలపై ఆర తీశారు.

## పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 03**





ఎడతెరిపి లేకుండా గత రెండు రోజుల నుండి కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు మండలంలోని నదులు- వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలోని చెరువులు నిండిపోవడంతో జలకళ సంతరించుకుంది. వర్షం తగ్గుముఖం లేకపోవడంతో ఆయా గ్రామాలలోని వాగులు వంకలు నిండుగా నీటితోనే కనిపిస్తున్నాయి. చెరువు ఆయకట్ట శివార్లలోని ఉన్నటువంటి పంట పొలాలు నీట మునిగిపోయాయి. వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఎటుచూసినా నీటితోనే కనిపిస్తూ ఉన్నాయి. వర్ష ప్రభావితంతో ప్రజలు బయటకు రాకుండా, ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటూ అధికారులు హెచ్చరికలను జారీ చేశారు. నీట మునిగిపోయిన పంట పొలాలకు ప్రభుత్వ అధికారులు సర్వే చేసి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

## ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య.

**బీర్కూర్, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూరు మండలంలో తో పాటు దామరంచ, చించెల్లి తదితర గ్రామాల్లో ఎడ్ల పొలాల అమావాస్యను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. రైతన్నలు దేవుడిలా భావించే ఎడ్లనూ ఇంట్లో మట్టితో తయారుచేసి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి పూజించి, ఆయా గ్రామాల్లో ఎడ్లను ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం ఇళ్లకు తీసుకువచ్చి ఎడ్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నర్సారెడ్డి, మారుతి రెడ్డి, సాయి రెడ్డి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



